# ప్రాజెక్టు వాహనాలు అడ్డగింత



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : శివన్నగూడ ప్రాజెక్ట్‌లో భాగంగా ముంపునకు గురవుతున్న గ్రామాలకు పునరావాసం నష్టపరిహారం చెల్లించినాకే పనులు చేపట్టాలని చర్లగూడ, వెంకపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు నిర్మాణంలో ఉన్న ఏడవ నెంబర్ ప్యాకేజీ వద్దకు ముప్పు బాధితులు భారీగా చేరుకొని పనులు నడుస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పనులు చేయొద్దని నినాదాలు చేశారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 08, జనవరి 2025 పేజీలు - 8

# జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం నిబంధనలు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చర్యలు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. చైనా మాంజా పతంగులకు వాడి పడేయడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది. రాబోయే సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు, పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్, సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ, ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారి పై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100కి గాని సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.





# పాము, కుక్క కాటు వల్ల ఎవరూ చనిపోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

పాముకాటు, కుక్కకాటు వల్ల ఎవరు చనిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులు, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె ఉద యాదిత్య భవన్లో పారిశుధ్యం, ఆరోగ్య విషయాల పై వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో పాముకాటు, కుక్క కాటుకు గురయ్యే వారి సంఖ్య పెరుగుతున్నదని, దీనికి కారణాలను విశ్లేషిస్తే ముఖ్యంగా గ్రామాలలో ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కుక్కలు పెరిగిపోయి ఆహార పదార్థాల కోసం ప్రజలపై దాడి చేసే పరిస్థితి వస్తుందని, అందు వలన పారిశుధ్య లోపం లేకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పాముకాటు, కుక్కకాటుకు గురైన వారికి సరైన విధంగా చికిత్స అందించాలని ఏ ఒక్కరు పాముకాటు, కుక్క కాటు వల్ల మరణించడానికి వీలులేదని తెలిపారు. ఈ విషయమై గ్రామస్థాయిలో పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వీటితోపాటు, మాతా శిశు మరణాలు సంభవించకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దృష్టి సారించాలని అన్నారు. అలాగే ప్రజలు పాముకాటుకు, కుక్క కాటుకు గురికాకుండా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కుక్కలను చంపకూడదని, కోతులను చంపవద్దని, ఊరికి దూరంగా వదిలిపెట్టేలా మున్సిపాలిటీకి అప్పగించాలని చెప్పారు. కోతులను జిల్లా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే వారు వాటిని తీసుకువెళ్లి అడవిలో వదిలి వేస్తారని చెప్పారు. వీటితోపాటు, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, డాక్టర్లు సమయానికి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిరుపేదలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వెలిమినేడు, అడవిదేవులపల్లి వైద్యాధికారులకు ఆమె అభినందనలు తెలియజేస్తూ ఇలా పని చేసిన డాక్టర్లకు పదివేల రూపాయల నగదు బహుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నగదును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా అందజేస్తామని వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌వోలు, ఎంపీడీవోలు, మండల వైద్యాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలో మొదటి బహుమతి పొందిన


# సాగర్ అమృత్ సింగ్‌ను అభినందించిన కలెక్టర్



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ఈ నెల 2 న న్యూఢిల్లీ నోయిడా లో నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో ఓపెన్ కేటగిరీ 245 కిలోల విభాగంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏఎంసి బ్యాంక్ మేనేజర్ సాగర్ అమృత్ సింగ్ మొదటి బహుమతి పొందడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగర్ అమృత్ సింగ్‌ను అభినందించారు. మంగళవారం సాగర్ అమృత్ సింగ్ జిల్లా కలెక్టర్‌ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంలోవరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో జాతీయ స్థాయిలో సాగర్ అమృత్ సింగ్ సాధించిన ఫస్ట్ ప్రైజ్‌ను ఆమె బహూకరించారు. ఎస్‌బిఐలో బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తూనే పవర్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. కాగా సాగర్ అమృత్ సింగ్ పవర్ లిఫ్టరే కాకుండా పేరిణి, భరత నాట్యం కళాకారుడు కూడా కావడం విశేషం.అంతేకాక సాగర్ అమృత్‌కు 60 శాతం వినికిడి లోపం ఉంది. అయినప్పటికీ పవర్ లిఫ్టింగ్‌లో అలాగే పేరిణి, భరతనాట్యంలో రాణించడం అభినందనీయమే.

# శ్రీ స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు మిగతా 2లో

సూర్య



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

## ఎస్ఐ మహేంద్రనాథ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా కాపాడబడాలని స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రోడ్డు భద్రత నియమాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి బైకులను నడపాలని, కారు, జీపు ఒంటి వాహనాలను నడిపేవారు సీటు బెల్టును కచ్చితంగా ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలను అనుసరించి ప్రయాణించాలని అలాంటప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బద్దం ప్రశాంత్ రెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల పరిధిలోని సీతారామపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్లు శ్రీనివాసచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తోటి డ్రైవర్లు ఓనర్లు యువకులు గ్రామ పెద్దలు మృతుని కుటుంబానికి మంగళవారం మృతుని భార్య పిల్లలకు నలభై ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాసాచారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పళ్ళ ఉపేందర్, గన్న అజయ్, గన్న ప్రవీణ్, సత్యనారాయణ, వీరయ్య,ఆది నరేష్, శ్రావణ్, సైదులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



మోత్కూరు, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఈఈ సత్యనారాయణ, డి ఈ మనోహర, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఇండ్ల సర్వే పేరుతో పన్నులు వసూలు చేయడం సరికాదు

## బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి నేడు అదే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సర్వే నిర్వహిస్తూ ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో సర్వే చేయకుండా గ్రామాలలో ఇంటి పన్ను కట్టిన వారికి మాత్రమే సర్వే నిర్వహించి ఫోటోలు తీస్తున్నారని, దీనివల్ల చాలామంది లబ్ధిదారులు అప్పటికప్పుడు ఇంటి పన్ను కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, చాలామంది వలసలు వెళ్లి బతుకుతున్న వారు సర్వే కోసం ఇంటికి వచ్చి ఇంటిపన్ను కట్టే విషయం తెలవక వెనక్కి వెళ్లాల్సి వస్తుందని దీనివల్ల సర్వే పూర్తి స్థాయిలో ఎలా జరుగుతుందని, అధికారులు సర్వే గడువు పూర్తి అవుతుందని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేసి బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారని దీనివల్ల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక పథకం గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేసే పథకంగా మారిందని అన్నారు. ఈ నిబంధన ప్రభుత్వం సర్వే చేసే ముందే ఇంటి పన్ను చెల్లింపు విధానాన్ని ప్రజలకు తెలియజేయాల్సి ఉండాగా అలా తెలియకుండా డైరెక్టా సర్వే పేరుతో ఇండ్లలోకి వచ్చి పన్నులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని, ఒకే ఇంట్లో రెండు మూడు ఫ్యామిలీలు ఉన్న అందరూ చెల్లించాలని చెప్పి నిబంధన ఉందని, అధికారులు మొహమాటం లేకుండా అందరి దగ్గర పన్నులు వసూలు చేస్తున్నారని దానివల్ల ఒక ఇంట్లో ఉన్న రెండు మూడు ఫ్యామిలీలు ఒక్క ఫ్యామిలీతోనే సరిపెట్టుకొని మిగిలినవారు బాధపడడం జరుగుతుందని, ఇప్పటికైనా ఇంటి పన్ను అనేటువంటి దానిని మరి ఏదైనా ఒకరోజు చెల్లించుకునే విధానాన్ని అధికారులు పాటించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ప్రస్తుతం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పేరుతో కచ్చితంగా పన్ను చెల్లించాలని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వలసలకు వెళ్లి సుదూర ప్రాంతాల నుండి సర్వే కోసం వచ్చిన వాళ్ళు ఒక ఇంట్లో రెండు మూడు ఫ్యామిలీలుగా ఉన్నవాళ్లు ఇబ్బందులకు గురై సర్వే చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని, అధికారులు మాత్రం సర్వే అప్పుడే పూర్తి అయిందని వాళ్ళని వదిలేయడం వల్ల ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంపిక పూర్తిస్థాయిలో ఎలా నిర్వహించినట్లు అవుతుందని, వెంటనే గడువు అనేది లేకుండా గ్రామాలలో ఉండే అన్ని కుటుంబాలను సర్వే చేసే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# శ్రీ స్వర్ణగిరీషుడి నిత్య కళ్యాణోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి అనంతనామదేయుడైన శ్రీవారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు, సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30ని.లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతి రోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# రైతులకు ఇచ్చిన హామీని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రతీ రైతుకు రైతు భరోసా సహాయం కింద 15వేల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత 12వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సిగ్గు చేటని రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసిందని మండిపడ్డారు.అప్పుల పాలైందని అబద్దాలు చెప్పి తప్పించుకునేందుకే కాంగ్రెస్ రైతు భరోసా ఇవ్వడం లేదని ఆరోపించారు.గద్దె నెక్కడానికి 15వేల రైతు భరోసా ఇస్తామని 12వేలకు కుదించి రైతులను నట్టేటా ముంచారన్నారు.బీఆర్ఎస్ రైతుల పాలిటి వరంగా నిలిచిందని ఎలాంటి షరతులు లేకుండా రైతు బంధు పథకం అమలు చేసిందన్నారు.ఎన్నికల ముందు రైతులను పక్కదారి పట్టించి అధికారంలోకి రావడం గొప్ప విషయం కాదని అన్నారు.వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి 15వేలు,కౌలు రైతులకు, రైతు కూలీలకు సాయం అందజేయాలని,లేని ఎడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాణ పోరాటం చేస్తామని హెచ్చరించారు

# గో మహా పాదయాత్ర పునః ప్రారంభం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సత్య దేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో గో సంరక్షణ మహా పాదయాత్రను బాలకృష్ణ గురుస్వామి గత నెల డిసెంబర్ 25వ తేదీన చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్న వారు అనారోగ్యంతో అస్వస్థతకు గురైన వైద్య చికిత్స నిమిత్తం తిరిగి కోలుకొని గో సంరక్షణ మహాపాదయాత్రను జనవరి 9 తేదీన పునః ప్రారంభిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రకు పురపాలకసంఘ ప్రతినిధులు, వివిధ హిందూ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రనుసత్యదేవసైతా అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రేవంత్ రెడ్డి పాలన వద్దు అంటూ రోడ్డుపై ధర్నా చేసి ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటయించి నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు నడిరోడ్డుపై ధర్నా నిర్వహించి వాహన రాకపోకలకు అంతరాయం కలిగించారు. పోలీసులు వచ్చి ధర్నాను విరమింప చేసి అక్కడి నుండి నేరుగా రోడ్డుపై కాంగ్రెస్ డాం డాం రేవంత్ రెడ్డి పరిపాల నశించాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటయించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు 420 చేశారు. గద్దె నెక్కిన వారు చేసిన వాగ్దానాలు మరిచిపోయారన్నారు. అలాగే రాష్ట్రంలో రైతుబంధు 15,000 రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు రెండు దఫాలుగా ఎగ్గొట్టి మళ్ళీ 15 వేలని 12 వేల రూపాయలు కుదించడం రాష్ట్రంలో రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. మహిళలకు ప్రతినెల 2500 ఇస్తానని అలాగే ఇందిరమ్మ గృహకల్పన ఇస్తామని చెప్పి అవి వాగ్దానాలకే పరిమితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, గడ్డమీది రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, కౌడె మహేందర్, బాబురావు, శ్రీధర్ గౌడ్, రాంరెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న : ఆనంద్ శ్యాంప్రసాద్





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్లో జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా ట్రినిటీ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. జాతీయ రహదారి వెంట మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. అతి వేగం ప్రాణానికి ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, టౌన్ సీఐ మన్మథ కుమార్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ట్రినిటీ విద్యాసంస్థల కెవిబి కృష్ణారావు, ఉజ్జిని మంజుల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థలాల హామీని నిలబెట్టుకోవాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని నిలబెట్టకోవాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొప్పు రామకృష్ణగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న,పెద్ద పత్రికలు అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఎంప్యానెల్ ఉన్న మీడి యాను మాత్రమే గుర్తించి మిగతా మీడియాను గుర్తించకపోవడం విచారకరమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న పనులపై జర్నలిస్టులు పత్రికల ద్వారా చేరవేస్తునారన్నారు.కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారులు సోమేశ్వర్ , ప్రధానకార్యదర్శి ఉట్కూరి సైదులు పాల్గొన్నారు.

# జాన్‌పహడ్‌దర్గా పనులను పరిశీలించిన పంచాయతీరాజ్‌ఈఈ



పాలకవీడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలంలోని జాన్‌పహడ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా దర్గా అభివృద్ధికి రూ.85లక్షలు ఇప్పటికే మంజూరు చేయించడం జరిగింది. కాగా అందుకు సంబంధించి చూస్తున్న పనులను పంచాయతీ రాజ్ ఈఈ వెంకటయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, పనుల తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన సమావేశంలో దర్గా చుట్టూ జరుగుతున్న అభివృద్ధి పనులు సూచనలు చేశారని గుర్తు చేశారు. షెడ్లు, టాయిలెట్స్ ఎక్కడెక్కడ నిర్మించాలో, డ్రైనేజీ వంటి నిర్మాణాలపై ఎస్టిమేట్ వేసి కలెక్టర్‌కు నివేదిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్వి సుబ్బారావు, మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మోతీలాల్‌నాయక్, డీఈ కోటిరెడ్డి, ఏఈ ప్రదీప్, నాగయ్య,శ్రీకాంత్, శేషు,ప్రేమ్‌కుమార్, రాణి, షరీఫ్ పాల్గొన్నారు.

# చందుపట్ల మాజీ చైర్మన్ అనారోగ్యంతో మృతి




భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి మల్లారెడ్డి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం హైదరాబాదులోని చెంపపేట గ్లోబల్ ఆస్పత్రిలో మృతి చెందారు. కాగా ఈయన ప్రస్తుతం చందుపట్ల బ్యాంకు చైర్మన్, వైస్ చైర్మన్‌గా కొద్ది రోజులు సేవలందించారు. అతని కుమారుడు అమెరికాలో ఉండటం వలన అంత్యక్రియలు ఈనెల 9వ (తొమ్మిదవ) తేదీన గౌస్ నగర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక సామాన్య వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించిన మల్లారెడ్డి ఉద్యోగరీత్యా వివిధ పదవులు అనుభవించి, రాజకీయంలో వచ్చి చందుపట్ల బ్యాంక్ వైస్ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసినవాళ్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఈర్ల కృష్ణ, నాయకుడు పాశం రామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్, సాయి రెడ్డి పోస్ట్ రెడ్డి, శ్రీ గోపాలకృష్ణ గొర్రెల మేకల పెంపకం దారుణ సంఘం అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్‌లు ఉన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా

# 23వ పాశురము యొక్క విశిష్టత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహ పరబ్రహ్మనే నమః శ్రీ గోదాదేవి ధను ర్మాసంలో ఆచరించిన తిరుప్పావై వ్రతంలో మంగళవారం 23వ పాశురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి వైభవం తెలియజేయునది. కృతయుగంలో స్వామి లక్ష్మీనరసింహుడిగా తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించుటకు అవతరించి లోకంలో భక్తుల మాటను సత్యం చేయుట ఒక గొప్పనైనటువంటి విశ్వాసం కలిగిన భక్తుని రక్షించిన తీరు ఈ అవతారంలోని ప్రత్యేకత స్వామిని గుహ నుండి సింహము వర్షకాలం తదుపరి ఎలా బయటికి వస్తుందో అలా పరమాత్మను వేదములు అనే గుహ నుండి వెలుపలికి వచ్చి సింహాసనం వద్దకు నడచి వచ్చి నడకలోని అందమును చూపించి ఆ సౌందర్య దర్శనంతో మా మనసులు చల్లబడేట్టుగా మా కోరికలు నెరవేరునట్లుగా అనుగ్రహించమని వేడుకొనుట ఈనాటి ప్రత్యేకత స్వయంభూ పంచనారసింహ క్షేత్రమైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నరసింహ స్వామి వైభవం మనం ఈ పాశురంలో దర్శించి తరించవచ్చు. తన భక్తుడైన యాద ఋషి కోరిక మీద స్వామి ఐదు రూపములను స్వీకరించి ఈ కొండపై కలియుగాంతం వరకు ఉండడమే ఈ క్షేత్రం యొక్క ప్రాముఖ్యత ఆండాలమ్మ వారు నరసింహ స్వామినే శ్రీకృష్ణుడిగా, శ్రీరాముడిగా, వామనమూర్తిగా అన్ని అవతారములలో ఉండు స్వరూపముగా దర్శించినది. కనుక 30 రోజుల ఈ వ్రతం యొక్క సమగ్ర సంపూర్ణ ఫలితం ఈనాటి పాశురం ద్వారా మనం పొందవచ్చు. ఆకలి దప్పికలు లేని అవతారం నరసింహ అవతారం, భక్తుల రక్షించు అవతారం నరసింహ అవతారం, వేదము ప్రశంసించిన అవతారం నృసింహావతారం ప్రహ్లాదుడిని మన్నింపు కోరిన మహోన్నతమైన అవతారం నరసింహ అవతారం, ఒకవైపు ఆగ్రహం, మరొకవైపు అనుగ్రహం రెండూ కలిసిన అద్భుతమైన అవతారం నృసింహావతారం వైశాఖమాసం చతుర్దశిది స్వాతి నక్షత్రం స్వామి ఆవిర్భవించిన శుభ దివసం అండాలు తల్లి ఈనాటి ఈ పాశురంలో మనకు ఆనాటి నరసింహ వైభవాన్ని తెలియచేయడం గొప్ప ఆనందాన్ని ఫలితాన్ని అందించేది అని పెద్దలు అంటారు. మార్గశీర్ష మాసంలో నరసింహ స్వామి దర్శనం నరసింహ నామ జపం నరసింహ సన్నిధిలో గడపడం ఉత్తమమైన ఫలితములు పొందగలమని అనేక పురాణములు పేర్కొనుచున్నవి. సుమారు పాతిక లక్షల మంది గోపికలు ఈ వ్రత ఫలితం స్వామి సందర్శనంచే పొందినట్టు కనబడుచున్నది. ఎంతో మహత్తరమైన విలక్షణమైన నరసింహ స్వామిని స్మరిద్దాం స్వామి అనుగ్రహం పొందుదాం.



శ్రీమాన్ దరురి రామానుజాచార్యులవారు
యాదగిరిగుట్ట సంస్కృత విద్యాపీఠం
రిటైర్డ్ ప్రిన్సిపల్.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదాం

## ముంబైలో రెండవ రోజు బీర్ల ఐలయ్య పర్యటన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ముంబై పర్యటనలో భాగంగా రెండవ రోజు ముంబాయి దాదర్‌లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి అయిన చైత్య భూమిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి, కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు నల్గొండ జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గంలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ చైత్య భూమిని మహామహులు సందర్శించడం జరిగిందని, తాను ఈరోజు చైత్య భూమిని సందర్శించడం సంతోషకరంగా ఉందన్నారు. మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాధిని సందర్శించి నివాళులర్పించడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. సమాధిని సందర్శించడంతో నా జన్మ ధన్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు, గౌరవఅధ్యక్షులు జట్ట కృష్ణ, పుప్పాల సత్తయ్య, కుండే చంద్రయ్య,జూకంటి రామ్ చందర్, ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేమిడి అనిల్, కోశాధికారి బంటు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఐల రామచందర్, కురుమ సంఘం సభ్యులు మోటే సిద్ధులు, పుప్పాల చిన్న సత్తయ్య, గాజర్ మల్లేష్, బోరెల్లి సిద్ధులు, మలుగా వెంకటేష్, కంచర గణేష్, బడికే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు ఎన్నికలలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసిన వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. చిలుకూరులో జరిగిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల మాట్లాడారు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు రైతుబంధు ఎకరానికిపదిహేనువేలు ఇస్తామని నేడు పన్నెండు వేలు ప్రకటించారని మండిపడ్డారు. ఆ డబ్బులు కూడా నేటి వరకు రైతుల ఖాతాలో వేయలేదని ఈ ఏడాది రెండు పంటలకు ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన ఏ హామీ కూడా సక్రమంగా అమలు చేయటంలో ఘోరంగా విఫలమైందని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అలంబిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపట్టనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంబాల వెంకటి సహకార సంఘం చైర్మన్ అలస కాని జనార్ధన్ పార్టీ జిల్లా మండల నాయకులు కస్తూరి నరసయ్య దొడ్డ సురేష్ బాబు, బట్టు శివాజీ, షేక్ జానీమియా, కోడారు బాబు, కుర్ర అచ్చయ్య, కొండ అన్నపూర్ణ, షేక్ బాషా, మంకెన శీను, ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను ఆదుకోవాలి

## - చినుకని మల్లేష్ యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి 65 ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రోడ్డు కిరువైపులా ఉన్న వందలాది చిరు వ్యాపారులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల శాఖల ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సమస్య గురించి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల పట్టణంలో జాతీయ రహదారి 65 ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న వందలాది చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. సుమారు 400 కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే సర్వీస్ రోడ్లో డ్రైన్ నిర్మాణంతో దుమ్ము, ధూళి పెరిగి వారి ఆరోగ్యం విషమంగా మారుతుందని వాపోయారు. వెంటనే అసంతృప్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణ సముదాయాన్ని పూర్తి చేసి మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని చిరు వ్యాపారుల కేటాయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సరైన స్థలం లేనందున పశువుల సొంత వ్యాపారం తగ్గిందని సంతను మరొక ప్రభుత్వ స్థలానికి మార్చవలసిందిగా కోరారు. చిరు వ్యాపారుల పరిస్థితి అత్యవసరంగా భావించి వారికి వెంటనే స్థలాలు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గొని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆ పార్టీ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలే చిరంజీవి పబ్బు వంశీ, కడారి ఐలయ్య కైరం కొండ అశోక్, కట్ట కృష్ణ, దిండు భాస్కర్, ఉడుగు యాదయ్య నాయకులు పాల్గొన్నారు.

# పేలుడులో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మూడు రోజుల క్రితం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొగిలిపాక ప్రకాష్‌ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంబంధిత డాక్టర్లను, డాక్టర్ కమలేష్, డాక్టర్ శ్రీనివాస్‌తో కూడా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే సునిత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నల్ ఇంజురీస్(గాయాలు) ఏమీ లేవని, బాడీ అంతా కూడా సిటీ స్కాన్ చేయించామని కాలిన గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పడం జరిగిందన్నారు. ప్రకాష్ త్వరలోనే కోలుకుంటాడని డాక్టర్లు ఇచ్చిన సమాచారం. మాజీ ఎమ్మెల్యే వెంట రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక రమేష్, నిత్యం అంటే మూడు రోజులుగా పేషంట్ తోనే ఉంటూ కావాల్సిన సేవలు అందిస్తున్నారు.

# అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

## ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో గల ఐసిడిఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు ప్రభుత్వం కనీస వేతనం 26వేల రూపాయల వేతనం ఇవ్వాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా చేసి జాయింట్ కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి పొందిన వారికి పెంచిన గౌరవ వేతనం 9 నెలలు పెండింగ్‌లో ఉన్నాయి వాటిని తక్షణమే ఇవ్వాలని రెగ్యూలర్‌గా పెరిగిన వేతనం అందించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్స్‌కు సూపర్‌వైజర్స్ పదోన్నతి కల్పించాలన్నారు. జిపి ఆప్ సడలించి, రిజిష్టర్ల పైన స్పష్టత ఇవ్వాలి, పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్యలక్ష్మి బిల్స్, ఈవెంట్ బిల్స్, స్టేషనరీ బిల్స్ తక్షణమే ఇవ్వాలని కోరారు. మెనూ చార్జీలు 10 ఏండ్ల క్రితం ఉన్న మార్కెట్ రేట్ల ప్రకారం ఉన్నాయి, ప్రస్తుత మార్కెట్‌లో కూరగాయల ధరలు, సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని వాటికి తగ్గట్లుగా గర్భిణీకి, బాలింతకు 20 రూపాయలు, చిన్నారులకు 15 రూపాయల మెనూ పెంచాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు




కరెంట్, త్రాగునీరు, మరుగుదొడ్లు, నూతన భవనాలు, గర్భిణీస్త్రీలు కూర్చునేందుకు చైర్స్, సెంటర్‌లకు వంటపాత్రలు, చాపలు, చార్ట్స్ అందించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10లక్షలు, 5 లక్షల రూపాయల జిఓ అమలు చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవచూపి సానుభూతితో సమస్యలు పరిష్కరించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ గుగులోతు రాజారాం, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ యూనియన్ నాయకురాల్లు గౌరోజు రమ, రేకల సుమిత్రాదేవి, బందెల భాగ్యమ్మ, ఆకుల సరస్వతి, శోభారాణి, పులుసు మంజుల, జిల్లా నవనీత, హరిత, కందుకూరి ఆండాలు, అంజలి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ





బీబీనగర్, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను బీబీనగర్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి,తహసిల్దార్ శ్రీధర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలను అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ పరిష్కార మార్గాన్ని ఏజెండగా పనిచేస్తూన్న సూర్య దినపత్రికకు అభినందనీయమని అన్నారు.అదేవిధంగా సూర్య దినపత్రిక పాఠకులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షులు తెలిపారు.

***చింతపల్లి :*** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య దినపత్రిక అని గోడకండ్ల,









మాల్ వెంకటేశ్వర నగర్ లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్‌ను హాస్పిటల్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో హైదరాబాదులో ఉండే కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత వారం అనుభవజ్ఞులైన ఆర్థోపెడిక్ డాక్టర్స్ ఆధ్వర్యంలో 300 మందికి ఉచితంగా వైద్యం అందించినట్లు ఆయన తెలిపారు. ఇది సామాజిక బాధ్య త అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్. లైఫ్ స్టార్ హాస్పి టల్ డాక్టర్ ప్రభాకర్, డిజిఓ శృతి, నరేష్, కరుణాకర్ రెడ్డి, జనార్ధన్, చింతపల్లి రిపోర్టర్ పోల అశోక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంజన్ గౌడ్, పోల హరీష్, పూజారులు శ్రీకాంత్ శర్మ, పాండియన్, భక్తులు తదితరులు ఉన్నారు.

***మునుగోడు :*** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక తన



వారసత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు కొనసాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సూర్య దినపత్రిక మునుగోడు ఇచ్చార్జీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ మిగతా ప్రతికలకు ఆదర్శంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య దినపత్రిక తన వార్తల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతిక ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం సూర్య దినపత్రిక ఇంచార్జీ కుంభం ఇంద్రసేనా రెడ్డి, మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రావుల రమేష్, చోల్లేడు గ్రామం మాజీ ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి, రావిగూడెం మాజీ కో ఆప్షన్ సభ్యులు గుర్రం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప, గండు లక్ష్మయ్య, దుబ్బ రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన 2025 క్యాలెండర్



మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్, ఎస్ఐ క్రాంతి కుమార్‌లు ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వంటివి వార్తాపత్రికలు, రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగస్తులు చేసే పనులను ప్రజలకు తెలియ చేయడం మరియు ప్రజలకు కావలసిన అవసరాలు ప్రభుత్వానికి తెలియజేయడం లో పత్రికల ప్రాముఖ్యత చాలా గొప్పదని అన్నారు. కార్యక్రమంలో సూర్య పత్రిక విలేఖరి పల్లా సత్యనారాయణ, ఎండి మజీద్, తడకమల్ల రవికుమార్, ఓరుగంటి సుభాష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** అనంతిక కాలంలోనే అంచులంచలుగా ప్రజల ఆదరణలు పొందుతూ,



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత గుర్తింపు తెచ్చుకోని కృషి చేస్తున్న నేటి దినపత్రిక సూర్య 2025 నూతన క్యాలెండర్‌ను భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ అద్భుతంగా ఉందని బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. అంతేకాకుండా పత్రికా రంగంలో నూతన వరవడిని సృష్టించి ప్రజలకు మేలు చేయాలన్నారు. నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి జిల్లా ప్రత్యేక ప్రతినిధి చిన్న బత్తిని మత్యాస్ తో పాటు జిల్లా జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాపర్ చిన్నాబత్తిని మత్యాస్, జర్నలిస్టులు బైరపాక సిరీల్ బాబు, బానోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వచ్చేనెల ఫిబ్రవరి 15 తారీఖున శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉన్నందున తెలంగాణా రాష్ట్ర గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించి, ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల గిరిజన గోర్ సేన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.హన్మంతు రావు కు కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోరు సేన జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ బంజారా, గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపి మార్గాన్ని సూచించినా యువత భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా తీసుకుని ఆరాధ్య దైవం అయినా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ అని అదేవిధంగా ప్రతి గిరిజన తండాలో ఇంటింటికి కుల దైవం గా బోగ్ బండారో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోర్ సేన జిల్లా ఉపాధ్యక్షులు దిరావత్ రవి నాయక్, దిరావత్ వెంకటేష్ నాయక్, బానోత్ నరేందర్ నాయక్, గూగులోత్ నరేందర్ నాయక్, రామావత్ వీరన్ననాయక్, గుగులోత్ వెంకటేష్ నాయక్, బానోత్ సూర్యప్రకాష్, నాయకులు యువకులు పాల్గొన్నారు.

## శౌచాలయాలు మానవాళి పాలిట

# స్వచ్ఛత కోసం నిర్మించే ఆలయాలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలంలోని పంతంగి గ్రామం నందుగల శ్రీ శనిగలగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో విచ్చేసే భక్తుల కోసం స్వచ్ఛభారత్ గ్రామీణ నిధుల నుండి మంజూరైన శౌచాలయాల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చింతల దేవరాజు మాట్లాడుతూ శౌచాలాయాలు అంటే అవి మానవాళి పాలిట స్వచ్ఛత కోసం కట్టిన ఆలయాలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, రామాలయ చైర్మన్ జాజుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ అంబేద్కర్, మాజీ సర్పంచ్ అంతటి రమేష్ గౌడ్, ధర్మకర్తలు లావణ్య, లింగస్వామి వెంకటేష్, అశోక్ యాదయ్య, మల్లయ్య, జగదీష్, పాపయ్య పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : 2025-2026 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు 6, 7, 8, 9 తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలకు ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ మల్కాజిగిరి, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, 9వ తరగతి గౌలిదొడ్డి సిఓఈ, అలుగునూరు సిఓఈ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తుందని తెలిపారు. దరఖాస్తులను ఫిబ్రవరి 1 వరకు https://tg cet.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి 1.5 లక్షల వార్షిక ఆదాయము, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల వార్షిక ఆదాయము ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కులం, ఆదాయం సర్టిఫికెట్ల నెంబర్లు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికేట్, ఫోటో అవసరం ఉంటాయని తెలిపారు. ఇట్టి అవకాశంను అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిజెపి పార్టీ కార్యాలయం పై దాడి అమానుషం



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : బీజేపీ ప్రధాన కార్యాలయంపై కొందరు కాంగ్రెస్‌వాదులు దాడి చేయడం దారుణమని బీజేపీ యాదాద్రి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి అన్నారు. దాడికి నిరసనగా మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో నిరసన తెలిపే హక్కు ఉందని కాని కాంగ్రెస్ నాయకులు గూండాల్లా వ్యవహరించి పార్టీ కార్యాలయంపై దాడి చేయడం అమానుషమైన చర్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో హోంమంత్రి లేని రాష్ట్రంగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న గొప్ప పార్టీ కాంగ్రెస్సేనన్నారు. దాడికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వహించాలన్నారు. గుడ్లు , కర్రలు, రాళ్ళతో దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని లేనిచో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్లబోయిన రవిశంకర్, బైరవని మహేష్‌గౌడ్, మాజీ పార్టీ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, యువమోర్చా నాయకులు గుర్రం ప్రవీణ్‌రెడ్డి, నరసింహగౌడ్, ఎల్లబోయిన భాస్కర్, మండల కిసాన్ మోర్చా నాయకులు నరసింహారెడ్డి, భరత్, టిల్లు యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు



దాడి చేయడం పిరికి పంద చర్యని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఢిల్లీలో మాట్లాడిన నాయకుల విమర్శ లను అడ్డం పెట్టుకుని తెలంగాణలో కాంగ్రెస్ యూత్ నాయకులు, గుండాలు బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం పై ఆకస్మిక దాడి చేసి నాయకులను గాయపరచడం కాంగ్రెస్ దివాలా కోరుతనానికి నిదర్శనమని అన్నారు. పథకం ప్రకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అనుమతి తోనే పోలీస్ శాఖ కనుసైగలోనే ఈ దాడికి రూపకల్పన జరిగిందని ఆరోపించారు. ఇలాంటి దాడులకు బిజెపి నాయకులకు కొత్తేమి కాదని బిజెపి పార్టీ కార్యకర్తలు తిరగబడితే ఈ రాష్ట్రంలో గాంధీభవన్ కూడా ఉండదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పద్ధతి మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని, కెసిఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు. ఈ సమా వేశంలో బిజెపి జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, ముత్తినే ని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, పింగళి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః డ్రైవింగ్ చేసే సమయంలో ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ ముత్తయ్య కోరారు. జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళ వారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎస్ఐ ముత్తయ్య ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్,ఆర్‌సీ కలిగి ఉండాలన్నారు.వాహదారులతో హెల్మెట్ తప్పక ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్,జహర్,కాశయ్య పాల్గొన్నారు.

# జాన్‌పహాడ్ దర్గాలో మంత్రి ఉత్తమ్ పేరుమీద ప్రత్యేక పూజలు

పాలకవీడు,మేజర్‌న్యూస్ః మండలంలోని జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి రూ. 85లక్షలు మంజూరు చేయించడం పట్ల మంగళవారం మంత్రి ఉత్తమ్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ ఎల్లప్పుడు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని జాన్‌పహాడ్ సైదులు ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు,మాజీ ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్,మాజీ జడ్‌పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్,మాజీ ఎంపిటిసి బాణావత్ విజయవె ంకటి,అంబటి శేషు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : జనవరి ఒకటో తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సివిలం సప్లై హమాలీ కార్మికుల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, అక్రమ అరెస్టులను చేసి బీహార్ కార్మికులతో ఎగుమతి, దిగుమతులు చేయించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్మికుల సమ్మెకు మద్ధతు తెలిపి ఆయన మాట్లాడారు. పెరిగిన రేట్ల ఒప్పందం ప్రకారం జిఓ విడుదల చేయకపోవడంతో సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాపాలన ఉంటుందని చెప్పి అధికారములోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాలపై నిర్భందం చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో ఆశ, అంగన్‌వాడీ, గ్రామ పంచాయితీ, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్ కార్మికుల పోరాటాలను నిర్భందంగా అణిచివేసిందని ఇప్పుడు సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం అర్థం చేసుకొని పెంచిన రేట్ల జిఓ విడుదల చేయాలన్నారు. విద్యార్థులకు, అంగన్‌వాడీ సెంటర్లకు, రేషన్ డీలర్లకు, ప్రభుత్వ హాస్టల్స్‌కు సరఫరా చేయడానికి కలిగే ఇబ్బందులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఇప్పటికైనా జిఓను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి వెల్పుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, కత్తుల లక్ష్మణ్, వీరన్న, రమేష్, రవి, వినోద్, దేవి, శివ, మధు, శాంలా, రమేష్, వరప్రసాద్, గోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో

# వార్డు అధికారులు ముందుండాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి నందు నూతనంగా వచ్చిన వార్డు అధికారులు తమ సేవలను పట్టణ ప్రజల కొరకు ఉపయోగించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమీ షనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ప్రభుత్వం నియమించిన వార్డు అధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో వారికి శిక్షణ నిర్వహించారు. కార్యాలయంనకు చెందిన సెక్షన్ అధికారులు వారి విభాగంలకు సంబంధించిన వార్డు అధికారులు చేయవలసిన పనుల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఇ యం కిరణ్, డిఇ సత్యారావు, శానటరీ ఇన్‌స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి, ఎఇ తిరుమలయ్య, జూనియర్ అసిస్టెంట్లు ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ప్రభుకుమార్, ఇండ్ల మనోజ్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, బూర సతీష్, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల తహసీల్దార్ కవితకు వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2లక్షలు పైబడి రైతులు తీసుకున్నవారు నగదు వారి ఖాతాలలో చెల్లిస్తే వెంటనే రెండు లక్షలు చెల్లిస్తామన్న ప్రభుత్వ పెద్దల మాటలు ఎక్కడా అమలుకాలేద న్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేకుంటే ఎప్పుడు జమచేస్తారో చెప్పి రైతులను ఆదుకోవాలి తప్ప రైతులను గందర గోళానికి గురి చేయడం తగదన్నారు. రైతు భరోసా కింద ఎకరాలు 7500లు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు 6వేలు ఇస్తామనడం రైతులను మోసం చేయడమే అన్నారు. వానకాలం,యాసంగి రెండు కార్లకు కలిపి రూ.15వేలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,యడ్ల అంజిరెడ్డి,చేవ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు,షేక్ నబిసాహెబ్,పందిరి సైదులు పాల్గొన్నారు.

# డిపిఓ ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతోపాటు సింగారెడ్డిపాలెం, అనంతారం గ్రామ పంచాయితీలను జిల్లా పంచాయితీ అధికారి నారాయణరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించడంతోపాటు, పాఠశాలను, నర్సరీల నిర్వహణ తీరును, సెగ్రిగేషన్ షెడ్ వాడుతున్న విధానాన్ని, వైకుంతధామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ గ్రామ పంచాయితీలలో రికార్డులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని, రాబోయే ఎండాకాలంలో నర్సరీలను సంరక్షించాలని, త్రాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. ఇట్టి విషయంలో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట మండల పంచాయితీ అధికారి సంజీవయ్య, పంచాయితీ కార్యదర్శులు నాగరాజు, సోమయ్య, అఖిల్, క్షేత్ర సహాయకులు బేగం, సిబ్బంది శ్రావణ్, విఘ్నేష్‌లు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలి

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : ఇరవై ఏళ్లుగా పాఠశాల విద్య అభివృద్ధి కోసం పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలని బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిభిరానికి హాజరై వారికి మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా చాలా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షణలోని అన్ని విభాగాలలో దాదాపు 19600 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఏండ్ల తరబడిగా వారు చాలీచాలని జీతాలతో జీవితాలు నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో ఏండ్లుగా పరిష్కారానికి నోచుకోని ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తున్నారని, అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా న్యాయం చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సమగ్రశిక్ష కార్యక్రమం ప్రారంభమైందని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేస్కేల్ ఇస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేసి వారిని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, కానీ గత 29 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా సిఎం స్పందించి వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమణ, కోశాధికారి లక్ష్మినారాయణ, తేజశ్రీ, స్నేహలత, రాంబాబు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరఫిస్ట్ చికిత్సా విధానంపై అవగాహన

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు, ప్రిన్సిపాల్‌లకు,ప్రత్యేక అధికారులకు మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం నుండు ఫిజియోథె రపిస్ట్ చికత్సా విధానంపై మండల విద్యాధికారి చత్రునాయక్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపిస్ట్ మహేష్‌చే అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి పాఠశాలలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

# ఉత్తమ్‌కు ధన్యవాదాలు తెలిపిన సిపిఐ నాయకులు

హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత కోద్ది రోజులుగా సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీల పట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అండగా నిలవడం పట్ల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌లు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీల కూలీరేట్లు పెంచుతూ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయగా సమ్మెను విరమర్శించారు. సివిల్ సప్లై హమాలీలు చేస్తున్న సమ్మె వద్ద వారు స్వీట్లు పంపిణీ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జరిపిన చర్చలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు యల్లావుల రమేష్,మామిడి వెంకయ్య,జక్కుల శ్రీనివాస్, హమాలీ సంఘం నాయకులు బానోతు సైదులు,పండగ వెంకన్న,జక్కుల మల్లయ్య, బాలాజీ,శీలం వెంకన్న,తోట లక్ష్మయ్య, చింతకాయల పిచ్చయ్య,చింతకాయల వెంకన్న పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు పిల్లి రామరాజు జన్మదిన వేడుకలు

## బెల్లి నాగరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మంగళవారం నల్లగొండ ముద్దుబిడ్డ, ప్రజా సేవకుడు పిల్లి రామరాజు యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 7:30 ని"లకు లైన్స్ క్లబ్ సహకారంతో పెద్ద ఎత్తున పేషెంట్లకు అల్పాహారం వితరణ, 300మంది గర్భిణీ స్త్రీలకు బ్రెడ్, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం కేక్ కట్టింగ్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాదవ విద్యావంతుల వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్. వీరితోపాటు బెల్లి నాగరాజు యాదవ్ యువసేన సభ్యులు మరియు గుండెబోయిన సురేష్ యాదవ్, అల్లి సతీష్ యాదవ్, చల్లా కోటేష్ యాదవ్, కుంటిగొర్ల లింగయ్య యాదవ్,కొప్పు సంతోష్ గౌడ్, భీమనవోని సైదులు యాదవ్, సింగం రమేష్, బోడ వంశీ యాదవ్, తొలిచూరి శంకర్ యాదవ్, నూర్ మహమ్మద్, జానపాటి శంకర్ యాదవ్, నడ్డి శంకర్ యాదవ్, పల్లె శ్రీకాంత్ యాదవ్, మణి యాదవ్, మల్లె పోయిన సతీష్ యాదవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఇండస్ట్రీయల్ ద్వారా అమలు అయ్యే పథకాలు యధావిధిగా అమలు కావాలి

## పాలడుగు నాగార్జున




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ద్వారా వాహనాలు/పరిశ్రమలు/స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యధావిధిగా అమలు చేయాలనీ కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండ కెవిపిఎస్ కార్యాలయం పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. పాలడుగు నాగార్జున రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాలా పరుశరాములు కలిసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 01/12/2024 నుండి టాక్సీ, మోటారు క్యాబ్ సబ్సిడీలు ఎస్సీ, ఎస్టీ, పిహెచ్‌సి లబ్దిదారులకు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని తెలిపారు. బ్యాంకులకు రుణాలు కట్టలేకపోవడం వలన జప్తు చేస్తున్న ఘటనలు జరిగాయాన్ని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామని పేదరికం లేకుండా చేస్తామని వాగ్దానం చేసి నేడు పేదల పొట్టలు కొడుతున్నారని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దళిత, గిరిజన, వికలాంగులతో కలిపి జిల్లా పరిశ్రమల ఆఫీస్ ముందు నిరసన దిక్షలు చేయమున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ధర్నాలు, రాస్తా రోకోలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# అంగన్‌వాడీలకు 26 వేలు వేతనం ఇవ్వాలి

## పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో గల ఐసిడిఎస్‌లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ప్రభుత్వం కనీస వేతనం 26 వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మినీ నుండి పదోన్నతి పొందిన వారికీ పెంచిన గౌరవ వేతనం 9 నెలలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్‌కు సూపర్వైజర్ పదోన్నతి కల్పించాలి ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జి.పి.యాప్ సడలించాలని రిజిస్టర్ల పైన స్పష్టత ఇవ్వాలి, పెండింగ్‌లో ఉన్న ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్స్, ఆరోగ్య లక్ష్మి బిల్స్, ఈవెంట్ బిల్స్, స్టేషనరీ బిల్స్, తక్షణం విడుదల చేయాలని ఆయన కోరారు. మెనూ ఛార్జిలు 10 ఏళ్ల క్రితం ఉన్న మార్కెట్ రేట్లు ప్రకారం ఉన్నాయి ప్రస్తుత మార్కెట్‌లో కూరగాయలు ధరలు, సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుచున్నవి కావున గర్భిణీకు బాలింతకు 20 రూపాయలు చిన్నారులు కు 15 రూపాయలు మెనూ పెంచాలి అని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు కరెంట్, త్రాగునీరు, మరుగు దొడ్లు, నూతన భవనాలు కట్టించాలని, గర్భిణీ స్త్రీలు కూర్చునేదుకు చైర్స్ అందించాలి అని, సెంటర్‌లకు వంట పాత్రలు, షోప్స్, చాపలు, ఛార్ట్స్, అందించాలి అని అన్నారు. రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు 10 లక్షలు, ఆయాకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని ఖాళిగా ఉన్న టీచర్, హెల్పర్స్ భర్తీ చెయ్యాలి అని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తుందని ఆరోపించారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో మోతిలాల్‌కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి పి.వీరస్వామి తెలంగాణ అంగన్వాడి టీచర్, హెల్పర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏం శాంతకుమారి, నేనావత్ విజయ అంజలి, ఏ.యాదమ్మ, కవిత, జయమ్మ, భాగ్యమ్మ, జయమ్మ, పద్మ, వసీమా బేగం, స్వప్న, నిర్మల సరస్వతి భారతి సునీత మంగ సుశీల ధనమ్మ, సైదమ్మ సంతోష, స్వర్ణ పార్వతి జ్యోతి కవిత పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వర ఆలయములో భోజనం వితరణ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పానగల్‌లోని ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో హైదరాబాదుకు చెందిన పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం అయ్యప్పదీక్షా స్వాములకు, శివ స్వాములకు, భక్తులకు దేవత వృక్షాల కింద సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణిపాదూరు కరుణ, ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, కుటుంబ సభ్యులు రవి కాంత్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, స్రవంతి, నాగార్జున రెడ్డి, పాదురి రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్వేతా రెడ్డి హరీష్ అర్చకులు అజయ్, ఉదయ్, రుద్రసేనా సభ్యులు ధారా వెంకట్, కాసర్ల శేఖర్ రెడ్డి, హరిబాబు, గుండగోని సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద 162 జయంతి ఉత్సాహం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి – జాతీయ యువజన దినోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యూనివర్సిటి ఓఎస్డీ ప్రొఫెసర్ అంజిరెడ్డి, సౌమిత్రి లక్ష్మణాచార్య ద్వీప ప్రజ్వలన చేసి ప్రారంభించగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ "దేశభక్తులను తయారు చేసే కర్మాగారం ఏబీవీపీ అని ఈ దేశంలో అనేక విద్యార్థి సామాజిక ఉద్యమాలను నిర్మించి విజయతీరాలకు చేర్చిన ఘనత ఎబివిపి ది అని అన్నారు. వివేకానందుని స్ఫూర్తితో యువకులను జాతీయ పునర్నిర్మాణం వైపు నడుపుతున్న సంస్థ ఏబీవీపీ అని వివేకానందుడు చూపిన దారి ఆదర్శనియమని వివేకానంద స్ఫూర్తితో యువత ఈ దేశాన్ని విశ్వ గురువుగా మలచటంలో పాత్రులు కావాలని పిలుపునిచ్చారు" ఈ దేశం ప్రపంచానికి మానవ వనరులను అందించే పరిశ్రమని ఆర్థిక సామాజిక శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో యువతను విదేశీ భావజాల శక్తులు నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నాయని వాటికి యూనివర్సిటీ క్యాంపస్లను వేదికగా చేసుకుని ప్రణాళికలు రచిస్తున్నాయన్నారు. వీటిని తిప్పి కొట్టడం ఈ దేశ పౌరులుగా మన బాధ్యత అని లేకపోతే మరోసారి ఈ దేశాన్ని ముక్కలు చేయాలని పాశ్చాత్య దేశాలతో కలిసి ఇక్కడి శక్తులు కుట్ర పన్నుతున్నాయన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అడవుల్లో రక్తాన్ని పారించి తుపాకీ గుండు ద్వారానే ప్రజాస్వామ్యం పరిణవిల్లుతుందని చెప్పిన కమ్యూనిస్టులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు ఎత్తడానికి అర్హులే కాదన్నారు. దేశం కోసం పనిచేయడానికి ఈ దేశ సైన్యంలో చేరాలని లేదంటే ఏబీవీపీలో చేరి ఈ దేశ సేవకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతి చౌహాన్ రాష్ట్ర కార్యా సమితి సభ్యులు సామల అఖిల్ రెడ్డి రాష్ట్ర విశ్వవిద్యాలయాల కో కన్వీనర్ మౌనేష్ చారి రాష్ట్ర స్పోర్ట్స్ కో కన్వీనర్ రాజేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ సాయి, సూర్య, విజయ్, వెంకటేష్, నందిని, శివ తరుణ్, దినేష్, రాజు, రాము, విజయ్, సంపత్, వినేయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం ఎంవిఎన్ భవన్‌లో జరిగిన సిపిఎం టూ టౌన్ కమిటి సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్ధతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. సిపిఎం టూ టౌన్ కమిటి సభ్యులు బోళ్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, కమిటి సభ్యులు బత్తుల వెంకన్న, ఉయ్యాల నగేష్, ముక్కెర్ల వెంకన్న, శ్రీనివాస్, ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో

# మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



హాలియా, మేజర్‌న్యూస్ : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతినీ పురస్కరించుకొని జడ్పీహెచ్ఎస్ మారేపల్లి మహిళా ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, స్వర్ణలతను మెమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించినా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాల్ల వెంకటేశం, మద్దెల ప్రసాద్, కె.నాగయ్య, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముచ్చర్ల శ్రీనయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చక్రవర్తి, డి.రవి ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండపైన పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కార్తీక్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్చించారు.

# హమాలీ కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### బొంకూరి శ్యామసుందర్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదని హమాలీ యూనియన్ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకురి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ తాము సమ్మె చేస్తుంటే బీహార్ కార్మికులతో పనిచేస్తున్నారని, తరతరాల నుంచి జీవనోపాధిగా మేము పని చేస్తుంటే మమ్ముల్ని కాదని బీహార్ కార్మికులతో పనిచేయించడం ఏమిటని ప్రశ్నిస్తే మమ్ములను అరెస్టు చేసి స్టేషన్కు తీసుకు రావడం చాలా అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేసినారు.




### ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా

# ఉద్రిక్తల నడుమ మంత్రి ఉత్తమ్ హామీతో హమాలీల సమ్మె విరమణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలి రెట్ల జి.ఓను విడుదల చేయాలని ఈ నెల జనవరి 1 నుండి నేటి వరకు 7 రోజులగా చేసిన నిరవధిక సమ్మె సివిల్ సప్లయి మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీతో సమ్మె విరమణ చేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం కూలి రేట్ల జీ.ఓను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె 7వ రోజు ఉద్రిక్తలకు దారితీసింది. సమ్మెలో భాగంగా మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే గోడౌన్ వద్ద బీహార్ ప్రైవేట్ హమాలీల ద్వారా స్టేజ్ 1 లారీలోని పిడిఎస్ బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించాలని సివిల్ సప్లయి అధికారులు టౌన్ పోలీస్ అధికారుల సహకారంతో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఇమ్రాన్ హమాలీ కార్మికులతో లారీ గోడౌన్ బయటకు పోకుండా లారీకి ఎదురుగా కూర్చొని అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంలో తోపులాట, తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, హమాలీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమయ్య తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చాడ వెంకట్ రెడ్డి మంత్రికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అప్రూవల్ అయిందని, దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు,




హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని, బోనస్‌ను రూ.7500లు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని మంత్రి ఉత్తమ్ గారి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర, జిల్లాల నాయకులతో సంప్రదించి మెజార్టీ నిర్ణయం ప్రకారం సమ్మెను విరమించినట్లు ఇమ్రాన్ తెలిపారు. గత 7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన హమాలీలకు, స్వీపర్లకు, సహకరించిన అధికారులకు మరియు ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియాకు పేరు పేరున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, రాజు, స్వామి, నర్సింహా, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ, శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

### మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ

భువనగిరి, మేజర్‌న్యూస్ : బీసీ డిక్లరేషన్ అమలు అయ్యేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుపవద్దని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ ప్రభుత్వాన్ని మంగళవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్ ఆధ్వర్యంలో బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని స్థానిక తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల్లో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికలవేళ హామీలు ఇచ్చి తుంగలో తొక్కిందని రేవంత్ సర్కారు ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కామారెడ్డి బిసి డిక్లరేషన్లు వెంటనే అమలుపరచుకుంటే బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకూ బీసీల పక్షాన ఉండి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గా పతి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పదరాజు ఉమా శంకర్ రావు, నీలం రమేష్, ఆకుతోట రాము, పట్టణ



అధ్యక్షుడు రత్నాపురం బలరామ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకటేష్, గౌటీ రాజేష్, కుల్లోజు సతీష్, పెంట బోయిన నాగరాజు, ఎదగని సంతోష్, వంతు సన్నీ, దాసరి స్వామి, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజు, తుమ్మల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా విద్యార్థుల రాజకీయ పార్టీ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల రాజకీయ పార్టీ నిరుద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ అడుగుతో దిగివచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చర్చించినట్లు తెలిపారు. 2023లో ఉస్మానియా యూనివర్సిటీలో హెచ్ సునీల్ నాయకత్వంలో ఉదయించిన విద్యార్థుల రాజకీయ పార్టీ ప్రజల కు దగ్గరే వారి సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తమ పార్టీ విస్తృతమైన ఉద్యమాలు చేయడానికి వెనకాడదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సెక్రటరీ పంజాల శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మల్లెబోయిన మహేష్, కోమటి అనిల్, అన్నెపు హరిబాబు, జంపాల సాయి, విఘ్నేష్, పాలడుగు సాయి పాల్గొన్నారు.

